జనం కోసం.. అక్షర సమరం

# ఇది సంగతి

సంపుటి - 1 | సంచిక - 124 | 11 జూన్ 2024 | సిద్దిపేట | మంగళవారం | పేజీలు 4



## చిల్లర రాజకీయాలు మానుకో పాడి కౌశిక్ రెడ్డి

**అవినీతి మచ్చ లేని పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలా..! హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే**

హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. జంగంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో . మీడియా సమావేశం. రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసి రాజకీయంగా చిన్నపిల్లల మనస్తత్వంగా ఏదో చేద్దామని మనిషిపై నిందలు మోపి మచ్చ తెచ్చే కార్యక్రమానికి సిద్ధపడుతున్నటువంటి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దమ్ముంటే నిజానిజాలతో పాటుగా ఆధారాలతో చూపించాలి తప్ప మనిషి మీద నిందలు వేసే కార్యక్రమాన్ని చేపడితే మాత్రము తీవ్ర పరిణామాలు ఎదుర్కొల్సి వస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. జంగపల్లి ఐలయ్య డిమాండ్ చేశారు.. పాడి కౌశిక్ రెడ్డి గత ఎన్నికలలో ఓడిపోతామని బ్రహ్మతో భార్యను తన పిల్లలను బహిరంగంగా గెలిపించకపోతే చనిపోతామని బ్లాక్మెయిల్ రాజకీయాలు చేసినటువంటి పాడి కౌశిక్ రెడ్డి అవినీతి లేనటువంటి మంత్రిపై అనుచుతిగా వ్యాఖ్యలు చేసినట్టుగా కాదని.. దమ్ముంటే ఆధారాలతో చూపెట్టాలని.. చిన్నపిల్లల మనస్పత్తంగా ప్రవర్తించినట్ల యితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొల్సి వస్తుందని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. ఐలయ్య తో . హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు . సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంగ రాకేష్ . బానోతు రమేష్ నాయక్.పాల్గొన్నారు.

– మామిడి శ్రీనివాస్ గౌడ్ సిద్ధిపేట బ్యూరో

## ప్రజానాయకుడికి పోటెత్తిన ప్రజా అభిమానం



మానకొండూర్ మట్టిబిడ్డ ప్రజా నాయకులు మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ గారి జన్మదిన వేడుకలు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు కవ్వంపల్లి అభిమానులు ఘనంగా నిర్వహించారు. నేడు మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ లో కార్యకర్తల సమక్షంలో కవ్వంపల్లి గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా అల్గునూర్ చౌరస్తాలో, నుస్తూలాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే గారికి భారీ గజమాలతో స్వాగతం పలికి 58వ జన్మదినం సందర్భంగా 58 కిలోల కేక్ కట్ చేయించారు. అనంతరం ప్రజా భవన్ కార్యాలయం వద్ద భారీ గజమాలతో స్వాగతం పలికి అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారు కవ్వంపల్లి అనురాధ గారు ప్రారంభించి ప్రజా నాయకుడి మీద ప్రముఖ గాయకుడు బుర్ర సతీష్ గారు రాసిన పాటను ఆవిష్కరించి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ప్రజా నాయకుడి పుట్టినరోజు వేడుకలు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మరియు నియోజకవర్గ లొని అన్ని మండల కేంద్రాల్లో ,గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

మామిడి శ్రీనివాస్ గౌడ్ సిద్ధిపేట బ్యూరో



## సాటి మహిళను కూడా గౌరవించే సంస్కృతి లేదా

- మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణిని అవమానించిన చైర్పర్సన్ మంజుల రాజనర్సు
- మీకు రోజులు దగ్గర పడ్డాయి అధికారం శాశ్వతం కాదు
- త్వరలోనే మున్సిపల్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతాం
- కాంగ్రెస్ అధికారంలో ఉందని అధికారులను కించపరుస్తారా
- కమిషనర్ కు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



మునిసిపల్ సమావేశంలో స్టేజ్ పైన ఉండాల్సిన మునిసిపల్ కమిషనర్ ప్రసన్న రాణిని  మునిసిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్స్ గారు స్టేజ్ కింద కూర్చోబెట్టి అవమానించారని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మండిపడ్డారు. సిద్ధిపేటలో ఆయన మాట్లాడుతూ సోమవారం మునిసిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆడవారిని మర్యాదించాల్సింది పోయి కావాలని చైర్ పర్సన్ మంజుల గారి భర్త రాజనర్సు కనుసన్నల్లో పనిచేస్తున్న కొందరు కౌన్సిలర్లు కమిషనర్ ప్రసన్న రాణి పట్ల అమర్యాదగా ప్రవర్తించి సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించారని అన్నారు. సమావేశంలో సాటి మహిళకు అవమానం జరుగుతుంటే తనకు ఏమి పట్టనట్లుగా చైర్పర్సన్ మంజుల గారు మాట్లాడకపోవడం సిగ్గుచేటని అన్నారు. సాటి మహిళగా అంతలా అవమానిస్తుంటే మీ సంస్కృతి ఎక్కడికి పోయిందని అన్నారు. ఇదేనా మీరు మహిళలకు ఇచ్చే సంస్కృతి అని మండిపడ్డారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని ఈ ఎన్నికల్లో తేలిపోయిందని అయినా మీకు ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా మునిసిపల్ మాదే అని విర్ర వీగుతున్న వారికి రోజులు దగ్గర పడ్డాయని వారికి రానున్న మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు పక్కన కూర్చున్న పెట్టుకున్న కమిషనర్లు ఏమయ్యారని కావాలనే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని అధికారులను కించపరిచేలా వ్యవహరిస్తున్న వారికి త్వరలోనే బుద్ధి చెప్తామని అన్నారు. త్వరలోనే తమతో టచ్ లో ఉన్న మునిసిపల్ కౌన్సిలర్ల తో సంప్రదింపులు జరిపి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని హెచ్చరించారు. మునిసిపల్ కార్యాలయంలో పెత్తనం చెలాయించేలా వ్యవహరిస్తున్న చైర్మన్ భర్త రాజనర్సకు ఏం పని అని ఇంకా అతనే చైర్మన్ లాగా వ్యవహరిస్తున్నారని ఆ భ్రమల నుండి బయటకు రావాలన్నారు.  కమిషనర్ ను కించపరిచేలా అవమానించిన కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ మంజుల రాజ నర్సులు వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని లేకపోతే మునిసిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ కార్యదర్శి గ్యదారి మధు. సిద్దిపేట యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్. ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్. నజ్జు ఫయాజ్ అభినవ్ రెడ్డి రవితేజ తదితరులు పాల్గొన్నారు

– మామిడి శ్రీనివాస్ గౌడ్ సిద్ధిపేట బ్యూరో

# పశువుల అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు

- అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్







(నిజామాబాద్ ఇదీసంగతి)

పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు గట్టి నిఘా ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బక్రీద్ వేడుకను పురస్కరించుకుని అదనపు కలెక్టర్ అధ్యక్షతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆయన ఛాంబర్ లో సోమవారం జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు సంక్షేమం, గోవధ నిషేధంపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పశువుల అక్రమ రవాణా నిరోధం, జంతు సంక్షేమ నియమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షిస్తూ, సూచనలు చేశారు. జంతు సంక్షేమం కోసం ఉద్దేశించిన చట్టాలు పక్కాగా అమలయ్యేలా చూడాలని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని అన్నారు. గోవధ నిషేధ చట్టం 1977 ప్రకారం గోవధను నిషేధించినందున ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఎక్కడ కూడా గోవధ జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలోని కందకుర్తి, సాటాపూర్, సాలూర, పొతంగల్, ఖండ్ గావ్, యంచ, పోచంపాడ్, కమ్మరపల్లి, ఇందల్వాయి తదితర ప్రాంతాల వద్ద ప్రత్యేకంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖలకు చెందిన అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. నిబంధలు విరుద్ధంగా వివిధ వాహనాలలో పశువులను తరలిస్తే వెంటనే సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజ్ చేసిన పశువులకు స్థానికంగానే షెల్టర్ కల్పిస్తూ, వాటికి పశుగ్రాసం, నీటి వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో గోశాల నిర్వాహకుల సహకారం తీసుకోవాలని అన్నారు. సాటాపూర్, ఇందల్వాయి తదితర చోట్ల కొనసాగే పశువుల వారాంతపు సంతలలో నిబంధలు అనుగుణంగా, పశు సంరక్షణ చట్టానికి లోబడి క్రయవిక్రయాలు జరిగేలా చూడాలన్నారు. బక్రీద్ సందర్భంగా ఎక్కడబడితే అక్కడ పశువులను వధించకుండా కట్టడి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, రాజేశ్వర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జగన్నాథ చారి, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయ ఏ.ఓ సిద్ధిరాములు, నగరపాలక సంస్థ ఎంహెచ్ఓ సాజిద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి, నిధులు రికవరీ చేయాలి




## - పీడీఎస్‌యూ డిమాండ్

(నిజామాబాద్ ఇదీసంగతి)

సాంఘిక సంక్షేమ శాఖ, ఎస్సీ స్టడీ సర్కిల్ లో గత సంవత్సర కాలంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ,నిజామబాద్ జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ అక్రమాలకు నిలయంగా మారిందన్నారు. డీఎస్సీడీవో శశికళ మరియు ఎస్సీ స్టడీ సర్కిల్ ఇంచార్జ్ వార్డెన్ ఎస్.మారుతి లు ఈ అక్రమాలకు మూల కారణమని ఆరోపించారు. వీరిద్దరూ కలిసి కిందిస్థాయి సిబ్బందిని వేధించి మరీ, వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వ పోటీ పరీక్షల సన్నద్ధత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టడీ సర్కిల్లు వీరికి ఆదాయ వనరులుగా మారాయన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతి కల్పించడం మరిచి, ఆస్తులు పోగేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ స్టడీ సర్కిల్లో ఒక్కో విద్యార్థికి ?75 ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. నాసిరకం భోజనం, సౌకర్యాలలేమితో తక్కువ మంది హాజరైనా, 100 మంది హాజరవుతున్నారని లెక్కలు రాసి, నిధులు కాజేశారన్నారు. ప్రశ్నించిన విద్యార్థులపై బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. సంక్షేమ హాస్టల్ సిబ్బందితో స్టడీ సర్కిల్లో పనులు చేయించుకుని, బినామీ పేర్లతో జీతాలు నొక్కేస్తున్నారన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని లక్షలు వసూలు చేశారన్నారు. సాంఘిక సంక్షేమ శాఖలో గత రెండు సంవత్సరాల నుండి నేటి వరకు జరిగిన ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ళు, స్టడీ సర్కిల్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతి, మౌలిక సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని, లేనిచో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే. అశుర్, జిల్లా నాయకులు నసీర్,నాగేష్,సలీం, వర్ధన్,సమీర్,సందీప్,శివ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన అర్బన్ ఎమ్మెల్యే



(నిజామాబాద్ ఇదీసంగతి)

సామాన్య కార్యకర్త స్థాయి నుంచి, అంచెలంచెలుగా ఎదిగి, బిజెపి పార్టీని ప్రజల దగ్గరకు చేసి, ప్రజల మన్ననలు పొంది, నేడు ప్రధాని మోదీ నాయకత్వంలో 3.0 కేంద్ర కేబినెట్లో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన గంగాపురం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్‌కు తెలంగాణ పార్టీ కార్యకర్త లు, నాయకులు, ప్రజల తరపున అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు.

# వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

## - పీడీఎస్‌యూ డిమాండ్

(నిజామాబాద్ ఇదీసంగతి)




జిల్లా కేంద్రంలో గల వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు నగర అధ్యక్షులు ఎస్కే అషూర్ మాట్లాడుతూ ప్రభుత్వ మహిళా కార్పొరేషన్ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ లో కొనసాగుతున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ పై అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. హాస్టల్ సమస్యలకు జిల్లా మేనేజర్ పద్మ నిర్లక్ష్యం, చేతివాటం కారణమని భావిస్తున్నామన్నారు. ఈ హాస్టల్లో నిరుపేద, దిగువ మధ్యతరగతి మహిళలు చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ పోటీ పరీకలకు సన్నద్ధమవుతున్నారన్నారు. వసతి గృహంలో ఉంటున్న మహిళలు నెలకు ?3500/- చెల్లిస్తున్నా నాణ్యమైన భోజనం ఉండడం లేదన్నారు. గతంలో ఉన్న వైఫై సౌకర్యం కూడా ఎత్తేయడంతో ఆన్లైన్ క్లాసులు వినలేకపోతున్నారన్నారు. వెంటనే వైఫై రీచార్జ్ చేయాలన్నారు. తాజా కూరగాయలతో నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నతాధికారులు వెంటనే హాస్టల్ ను సందర్శించి, అక్కడి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నగర నాయకులు సృజన్, అనూష తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

(నిజామాబాద్, ఇదీ సంగతి)

ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి 135 ఫిర్యాదులు అందాయి. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కోడ్ అమలులో ఉండడంతో తాత్కాలికంగా వాయిదా వేసిన ప్రజావాణిని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం నుంచి మళ్ళీ పునరుద్ధరింపజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.









# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

(నిజామాబాద్, ఇదీ సంగతి)

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 12 న ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి శ్రీ సిరిమల్ల శ్రీనివాస్ గారు తెలియజెసినారు. ఇట్టి ఉద్యోగ మేళాకు వరుణ్ మోటార్స్ మరియు ఎమ్‌జీఎమ్ మోటార్స్ నియామకాలు ఉద్యోగాలు, రేలషన్షిప్ మేనేజర్ ,డెలివర్ ఇంచార్జి ,డ్రైవర్ , సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉన్నాయని తెలియజెసినారు. విద్యాహర్హత ఎస్ఎస్‌సీ, ఐటీఐ ఎలెక్ట్రిషన్, డిగ్రి , బీటెక్, వయోపరిమితి 18 నుండి 30 సం” వరకు ఉండవలెను.ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయం , శివాజీ నగర్, నిజామాబాదు ఉద్యోగ మేళ ఉదయం 10.30గం'ల నుండి 03.30గం'ల మధ్యాహ్నం లోపల తేదీ:12-06-2024 నాడు పాల్గొనగలరు ఇతర వివరాలకు, 9581768413,9948748428,6305743423,9959456793ఫోన్ ద్వారా సంప్రదించగలరు అభ్యర్థులు తమ బయో డేటా , ఆదరికార్డు, %ూజ% మెమో ,ఫోటో తీసుకురాగలరు

# రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

(నిజామాబాద్, ఇదీ సంగతి)

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన వేల్పూర్ మండంల్లో చోటు చేసుకుంది. పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం.మోర్తాడ్ గ్రామానికి చెందిన అశ్రాఫ్ అలీ ద్విచక్ర వాహనంపై మోర్తాడ్ వైపు వెళ్తుండగా వెల్ వెల్పూర్ ఎక్స్ రోడ్డు వద్ద మారో బైక్ ఎదురుగా వస్తున్న సమయంలో అదుపు తప్పి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో అశ్రాఫ్ అలీకి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో క్షతగాత్రడిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు ఎస్ఐ తెలిపారు.కుటుంబ సభ్యుల ఫిర్యాధు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా జగన్ మోహన్ గౌడ ఎన్నిక

(నిజామాబాద్, ఇదీ సంగతి)



తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం రోజు హైదరాబాద్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు ఈ సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా కొండల్ రెడ్డి (రంగారరెడ్డి బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు)ప్రధాన కార్యదర్శిగా రాజ వర్ధన్ రెడ్డి (నాంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు) ఎన్నిక కాగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లెపూలు జగన్మోహన్ గౌడ్ (నిజామాబాద్ అసోసియేషన్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు) ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది తో పాటు పూర్తి కార్యవర్గాని ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాలు సమస్య పరిష్కరణ కోసం కృషి చేస్తానని న్యాయవాదుల హెల్త్ ఇన్సూరెన్స్ మరియు యువ న్యాయవాదులకు స్టీఫండ్ న్యాయవాద వృత్తి సంక్షేమ నిధిని పెంచేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు

# డివైవర్ దాటబోయి వ్యక్తి మృతి

(నిజామాబాద్, ఇదీ సంగతి)

ప్రమాదవశాత్తు డివైడర్ దాటుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం నిజామాబాద్ నగరంలో చోటుచేసుకుంది. పోలీస్ లా కథనం ప్రకారం.ఆదివారం రాత్రి సమయం వినాయక్ నగర్ కు చెందిన ఆరేపల్లి గౌతం(42). యాదగిరి బాగ్ కమాన్ ఎదురుగా రోడ్డు డివైడర్ను దాటి రోడ్డు దాటుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారీ డివైడర్ పైనుంచి కిందపడినట్లు సమాచారం.తలకు వెనుక భాగంలో బలమైన గాయం అవ్వడం వల్ల అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు. బంధువులు అయిన గంట విజయ వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నాలుగవ టౌన్ పోలీస్ ఎస్ఐ తెలిపారు.



# ప్రమాదవశాత్తు రైలు లోనుంచి జారి వ్యక్తి మృతి

(నిజామాబాద్, ఇదీ సంగతి)

ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సిర్ణపల్లి - ఉప్పల్వాయి రైల్వే స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీస్ ల కథనం ప్రకారం.సుమారు 40-45 సంవత్సరాలు వయస్సు కలిగిన వ్యక్తి గుర్తు తెలియని కదులుతున్న రైలులో నుండి ప్రమాదవశాత్తు జారీ క్రింద పడగా తీవ్ర రక్త గాయాలు అయి అక్కడిక్కడే చనిపోయినాడు. మృతుడు తెలుపు రంగు టీ షర్ట్, బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు ధరించినట్లు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. మృతినీ పూర్తీ వివరాలు తెలియాల్సి వుంది. వివరాల కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.



ఇదీ సంగతి

జనం కోసం.. అక్షర సమరం

# ట్రాఫిక్ నిబంధనలను ఉల్లఘించే వారిపై పోలీసులు ఉక్కుపాదం

**నిజామాబాద్ (ఇదీ సంగతి)**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగనవార్ గారి ఆదేశాల మేరకు సి పి నిజామాబాద్ రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్, నాలుగో పట్టణ పోలీసులు మరియు ఆర్టిఏ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఉమ్మడిగా రుక్మిణి చాంబర్స్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు ఇట్టి తనిఖీలో సరియైన నెంబర్ ప్లేట్, రిజిస్ట్రేషన్ కాగితములు, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, చేస్తున్నటు వంటి సుమారు 55 ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకొని నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించినారు. తరువాత వాటిని ఆర్టిఏ నిజామాబాద్ వారికి తదుపరి చర్యల నిమిత్తం అప్పగించినారు.మైనర్లు వాహనాలు నడుపుతూ.. పట్టుబడితే వాహన యాజమాని సైతం న్యాయస్థానం ఎదుట హజరు కావాలి. మైనర్లు వాహనాలు నడుపుతూ.. పట్టుబడితే డ్రైవింగ్ చేసిన వ్యక్తితో పాటు వాహన యాజమాని సైతం న్యాయస్థానం ఎదుట హాజరుపరచడం జరుగుతుందని తెలిపారు. గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి , తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగేదని, ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వాహన యాజమానిని న్యాయస్థానంలో హజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష / జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టే ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. ఇట్టి ఉమ్మడి వాహనా తలిఖీలలో పట్టణ సీఐ నరహరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్



వెంకటనారాయణ రెండవ, మూడవ, నాలుగవ పట్టణ ఎస్ఐలు రామ్ ప్రవీణ్ సంజీవ్ మరియు ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సుమన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప స్కానింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలి



**నిజామాబాద్ (ఇదీ సంగతి)**

అయ్యప్ప స్కానింగ్ సెంటర్లో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఎమ్మార్పీఎఫ్ అధ్యక్షుడు నరికెల పోశెట్టి అన్నారు. సోమవారం నిజామాబాద్ కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాని కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. అక్కడ ఉండే ఉద్యోగి స్కానింగ్ సెంటర్ కు (చికిత్స నిమిత్తం) వచ్చిన మహిళలను ట్రాప్ చేసి ఫోటోలను, వీడియోలను తీసి, వారిని బ్లాక్ మెయిల్ చేసి, వారిని ఉపయోగించుకున్నాడు. వారి అశ్లీల చిత్రాలు తీయడం జరిగిందనే అంశంపై పలు పత్రికలలో వచ్చింది. దానిపైన అయ్యప్ప స్కానింగ్ సెంటర్ పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. అదేవిధంగా కొన్ని రోజుల క్రితం మెడికవర్ ఆసుపత్రిలో గుండె (హార్ట్ టక్) వైద్య చికిత్స కోసం వచ్చిన రోగి కి సరైన సమయానికి వైద్యం అందించక ఒక యువకుడు ప్రాణం పోయింది.

**అందుకోసం కొన్ని డిమాండ్లు ...**

1. ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లలో మహిళ లకు స్కాన్ చేసేందుకు మహిళ ఉద్యోగులనే నియమించాలి, పురుషులకు స్కానింగ్ చేసే సమయంలో పురుషులని ఉద్యోగులనే ఏర్పాటు చేసుకోవాలి.
2. ఏ డాక్టర్ అయిన ను స్కానింగ్ సెంటర్ కు కానీ, ల్యాబ్ కు కానీ డాక్టర్లు రిఫర్ చేయకుండా ఉండాలి.
3. ల్యాబ్, స్కానింగ్, ఎంఆర, సిటీ రిపోర్టులను సరియైన, క్వాలిఫైడ్ అయిన వారు మాత్రమే రిపోర్ట్ లను చెక్ చేసి, (రిపోర్ట్ లను చెక్ చేసిన) వారి పేరును సంతకాన్ని, ఆ రిపోర్ట్ పైన ఉండేలా చర్యలు తీసుకోవాలి.
4. కొందరి డాక్టర్లకు రోగులు చెప్పే భాషనే రాదు, వారి దగ్గర అవగాహన లేని, క్వాలిఫైడ్ కానీ, కాంపౌండర్ లను పెట్టుకొని, రోగికి వచ్చిన సమస్యను వారు వివరించడం జరుగుతుంది. అటువంటి డాక్టర్ల పైన కూడా చర్యలు తీసుకోవాలి.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి భారీ ఏర్పాట్లు!



**విజయవాడ (ఇదీ సంగతి)**

ఏపీలో చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నగరం లోని రోడ్లు, వీధులను అధికారులు శుభ్రపరుస్తున్నారు. నేడు ఉదయం 9 గంటలకు చంద్రబాబు.. ఢిల్లీ నుంచి బయలుదేరి.. మధ్యాహ్నం 12 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు వస్తారు. మధ్యాహ్నం 12.30కి ఉండవల్లిలోని తన ఇంటికి వెళ్తారు. ఆ తర్వాత అధికారులతో సంప్రదింపులు జరుపుతారు. జూన్12న ఉదయం 9.27కు చంద్రబాబు చేత ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారణం చేయించబోతున్నారు గవర్నర్ అబ్దుల్ నజీర్. గన్నవరం సమీపంలోని కేసరపల్లి దగ్గర ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తు న్నారు. అలాగే ఐదుగురు సీనియర్ ఐఏఎస్ అధికారుల అధ్వర్యంలో ఏర్పాట్లు జరుగు తున్నాయి. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు వివిఐపీలు రాబోతున్నారు. భద్రతా ఏర్పాట్లపై అధికారులు దృష్టి పెడుతున్నారు. ఎయిర్‌పోర్టుకు దగ్గర్లోనే సభ ఉండబోతోంది కాబట్టి.. ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉండకపోవచ్చని తెలుస్తోంది. జూన్ 11 రాత్రికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేలా ప్లాన్ ఉంది.

Published by **NARSA GOUD** on behalf of **IDEE SANGATHI** Publications Ltd., at H.No.12-64, Gouds Colony, (V) Khanapur, MDL&Dist.Nizamabad-503003, Telangana. and printed by him at SUPRIYA Offset Printers, Thumma Buchaiah Complex, Jawahar Road, Pusalagally, Nizamabad-503001, Telangana. **RNI Regd.No. TELTEL/2013/49476**. Phone: 9575696666, Editor: **NARSA GOUD**, Responsible for selection of News under the PRB ACT.